# భక్త ప్రహ్లాద
# (సంగీత నృత్య నాటకము)
## మొదటి దృశ్యం

ప్రహ్లాదుడు : (ఏకాంతంలో) ఓం నమోనారాయణాయ! ఓం నమోనారాయణాయ! ఓం నమో నారాయణాయ. ఆహా! నేనెంత భాగ్యశాలిని అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడూ, అది మధ్యాంతరహితుడు అయిన శ్రీ హరి శ్రీ చరణాలను ధ్యానిస్తూ నిరంతర నాకాయణ నామసస్మరణ తత్పరతా సౌభాగ్యం పొందాను. నిలుచుంటే నిరంజనుడు, నడయాడితే నారాయణుడు, పవళిస్తే పద్మనాభుడు, పలికితే పరాత్పరుడు, ఆలోచిస్తే అనంతుడు అంత:కరణలో ఆసీనుడై దర్శనమిస్తున్నాడు. ముందు ముకుందుడు, గోచరించే గోవిందుడు, శ్రీహరీ! శ్రీహరీ! శ్రీహరీ! (ప్రహ్లాదుడు భక్తి పారవశ్యంలో) శ్రీహరీ! శ్రీహరీ! శ్రీహరీ!

లీలావతి : స్వామీ! చూశారా మన చిరంజీవి ఏకాంతంగా కూర్చుని తనే ఆలోచించుకుంటూ, నవ్వుకుంటున్నాడు. నాకు ఆందోళనగా ఉంది. స్వామీ తమ కీర్తి ప్రతిష్ఠలు నిలపగల సుపుత్రుని భవిష్యత్తు గురించి ప్రభువు ఆలోచించాలి.

హిరణ్యకశిపుడు : ఊ! నీవు చెప్పింది నిజమే లీలావతీ! ప్రహ్లాదుని వైఖరి సందేహాస్పదంగానే ఉంది. రాజోచితమైన దర్పమూ, ఠీవీ ఏకొశానా కనిపించడం లేదు. బహుశా ఈ బుద్ధిమాంద్యం విద్యాగంధం లేక అయి ఉంటుంది. గురుకులానికి పంపి విధ్యాభ్యాసం చేయించడమొక్కటే దీనికి పరిష్కారమార్గం.

లీలావతి : మంచి ఆలోచన ప్రభూ! సత్వరమే గురుకులానికి పంపండి. కుమారుణ్ణి వేదశాస్త్రకోవిదునిగా చూడాలని నాకూ కుతూహలంగా ఉంది.

హిరణ్యశిపుడు : ఎవరక్కడ!

భటులు : ప్రభువులకు జయము జయము

హిరణ్యకశిపుడు : గురుపుత్రులు చందామార్కుల వారిని మా ఆజ్ఞగా తోడొక్కని రండి. ప్రహ్లాదకుమారా! ఇటు రా నాయనా

ప్రహ్లాదుడు : పాదాభివందనాలు తండ్రి!

హిరణ్యకశిపుడు : (సింహాసనంలో కూర్చొని) ఆయుష్మాన్భవ! ప్రహ్లాదకుమారా

క॥ చదువని వాడజ్ఞుండగు
చదివిన సదసద్వివేక చతురత కలుగున్
చదువగ వలయును జనులకు
చదివించెద నార్యులొద్ద చదువుము తండ్రీ!

ప్రహ్లాదుడు : తమ ఆజ్ఞ తప్పక శిరసా వహిస్తాను తండ్రీ!

హిరణ్యకశిపుడు : చూశావా లీలావతీ! మన ప్రహ్లాదుడెంత వినయ సంపన్నుడో

లీలావతి : తమ సుపుత్రుడు కదా స్వామీ

హిరణ్యకశిపుడు : (నవ్వుతాడు)

చండదు : హిరణ్యకశిపాయ నమోన్నమ:

హిరణ్యకశిపుడు : గురుపుత్రులకు అభివాదాలు! ఆసీనులుకండి! ఆర్యా

ఉ: ఆంధవైత్రేయనున్నవాడు పలుంకండస్మత్ర్పతాపక్రియా
గంధంభించుకలేదు, మీరు గురువున్ కారుణ్యచిత్తుల్ మనో
బంధుల్మాన్యులు మాకు పెద్దలు కుముంబాటించి యీ బాలకున్
గ్రంధంబుల్ చదివించి నీతికుశలుంగా జేసి రక్షింపరే,

ఆచార్య ప్రహ్లాదుని మీ వెంట గురుకులానికి తీసుకుని వెళ్ళండి వేద వేదాంద పారంగతునిగా సకల శస్త్రాస్త్ర విద్యా సంపన్నుడిగా భావి దానవ సామ్రాజ్య సామ్రాట్టుగా మాయ శశ్చంద్రికలు దశదిశలా మారుమ్రోగేలా తీర్చిదిద్దండి.

చండదు : అవశ్యం, ప్రభూ! ప్రహ్లాద కుమారుని రాజోచితమైన విద్యలన్ని తమ అజ్ఞానుసారం నేర్పిస్తాం. ప్రహాదకుమారా! తల్లిదండ్రుల ఆశీస్సులందుకుని రా నాయనా!

ప్రహ్లాదుడు : మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ, పదండి గురువర్యా

చండదు : రా! నాయనా! (చండామార్కులతో ప్రహ్లాదుని నిష్క్రమణ)

## రెండవ దృశ్యం

## (పాట)

"ప్రహ్లాదుడు, సహోధ్యాయులతో కలిసి పాడుతూ ఉంటాడు"

నారాయణ మంత్రం శ్రీమన్నారాయణ భజనం

రాక్షస బాలుడు : ప్రహ్లాదా! ఎవరిని కీర్తిస్తునావయ్యా నువు?

ప్రహ్లాదుడు : అనంత కరుణాంతరంగుడయిన ఆ శ్రీహరిని

రాక్షసులు : శ్రీహరి అంటే?

ప్రహ్లాదుడు : సకల చరా చర సృష్టినీ సృష్టించి, పెంచి, రక్షిస్తున్నదేవాదిదేవుడు సోదరులారా! మన జీవితకాలంలో సగభాగం అంధకార బంధురమయిన రాత్రి రూపంలో గడిచిపోతుంది. మరికొంత కాలం బాల్య, యౌవన, వృద్ధాప్యాలలో సంసార బంధనాలలో నిరర్ధకారంగా గడిచిపోతుంది. మరికొంత సమయం, కౌమ క్రోధ లోభ మోహా మదమాత్సర్యాలకు లోబడి ఏ సాధనా లేక అసమర్ధులుగా కర్మవలయాలలో చిక్కుకుని భ్రష్టులమవుతాం. అందుకే వృధా ప్రయాసతో కాలం వ్యర్థం చేసుకోకుండా శ్రీహరి చరణావిందాలను సేవించండి. శ్రీహరి గుణగానం చెయ్యండి. అపాత మధురము, అనంత దివ్యానంద

| | | |
|---|---|---|
| | | ప్రదాయకమూ అయిన శ్రీహరి నామస్మరణ నిరంతరము చేయండి. శ్రీహరి కరుణాకటాక్షానికి పాత్రులై తరించండి. |
| అందరూ | : | 'నారాయణా హరి నారాయణా నారాయణ వేద పారాయణ' |
| చండదు | : | ఆపండి (నామ సంకీర్తన ఆగిపోతుంది) ప్రహ్లాద కుమారా! ఏమిటీ అసందర్భ ప్రేలాపనలు, దైత్యవంశమర్ధనుడైన శ్రీహరి నామాన్ని త్రిభువనాలలో ఎక్కడా స్మరించ వీలులేదని నీకు తెలియదా! |
| ప్రహ్లాదుడు | : | చతుర్ధశ భువన పరిపాలకుడు, సర్వేశ్వరుడూ, సర్వ జగద్రక్షకుడూ శ్రీహరి అని, వారి దివ్యనామస్మరణమే జీవుల కర్తవ్యమనీ తమకు తెలియదా గురుదేవా! |
| చండదు | : | పరమేశ్వర భక్తుడు, సమస్త శస్త్రాస్త్ర సంపన్నుడూ, ఇంద్రాది దేవతలను నిర్జించినవాడూ ముల్లోకాలనూ పాలిస్తున్నవాడూ, నీ తండ్రి అయిన హిరణ్యకశిప ప్రభువు వారి దివ్యనామాన్ని స్మరించాలి తప్ప ప్రభువుల బల పరాక్రమాలకు భయపడి పారిపోయిన శ్రీహరి నామాన్ని స్మరించడం మహాపరాధం. |
| ప్రహ్లాదుడు | : | అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకుడు ఆ శ్రీహరి అని తెలిసి కూడా మా తండ్రి బలపరాక్రామాలకు భయపడి శ్రీహరి నామాన్ని స్మరించవద్దనడం అపరాధం కాదా గురువర్యా! |
| చండదు | : | అపరాధంకాదు "నా విష్ణు: పృధివీపతి:" అంటే ప్రభువును మించిన దైవం లేదన్న శాస్త్రం నీకు మేం చెప్పలేదా; గురుభావున పాటించాలి కదా! అయితే ఓం శ్రీ హిరణ్యకశిపాయనమ: అని స్మరించు |
| ప్రహ్లాదుడు | : | ఓం నమోనారాయణాయా |
| చండదు | : | మళ్ళీ అదే నారాయణస్మరణే |
| ప్రహ్లాదుడు | : | గురువర్యా! ఈ దేహంలో ఊపిరున్నంతవరకూ శ్రీహరి నామస్మరణ తప్ప అన్యాన్ని ఆశ్రయించను. ఓం నమోనారాయణాయ, ఓం నమోనారాయణాయ, ఓం నమోనారాయణాయ |
| భటుడు | : | గురు పుత్రులకు వందనాలు. ప్రహ్లాద కుమారుణ్ణి తోడ్కొని రమ్మని ప్రభువుల వర్తమానం. |
| చండదు | : | నాయనా! ప్రహ్లాద కుమారా! ప్రభువుల దగ్గర మా గౌరవం కాపాడు. శ్రీహరి గురించీ నారాయణ నామస్మరణ గురించీ పొరపాటునైనా ప్రభువుల దగ్గర మాట్లాడకు. మేము బోధించిన వేదశాస్త్ర సంగ్రహాన్ని వివరించు. శ్రీహరి నామం నీ నోట వినిపించినా మాకు శిరచ్ఛేదం తప్పదు. |
| ప్రహ్లాదుడు | : | భయపడకండి గురుదేవా! నా ప్రాణాలైనా త్యాగం చేస్తాను కాని మీకే ఆపదా రానివ్వను. ఆర్త పరాయణుడు ఆపద్రక్షకుడను ఆ శ్రీహరి మనల్ని తప్పక అభయ మిచ్చి రక్షిస్తాడు. |

# మూడవ దృశ్యం
## (హిరణ్యకశిపుడు సింహాసనంలో కూర్చొని ఉంటాడు)

భటుడు : ప్రభువుకు జయము జయము

హిరణ్యకశిపుడు : ఏమిటి విశేషం

భటుడు : గురుపుత్రులు, ప్రహ్లాద కుమారుడు తమ దర్శనార్థం వేచి ఉన్నారు.

హిరణ్యకశిపుడు : ప్రహ్లాదకుమారుడు వచ్చాడా! వెంటనే ప్రవేశపెట్టు

చండుడు : హిరణ్యకశిప ప్రభువులకు మంగళమగుగాక

హిరణ్యకశిపుడు : గురుపుత్రులకు అభివాదాలు

ప్రహ్లాదుడు : నమోకారాలు తండ్రీ!

హిరణ్యకశిపుడు : ఆయుష్మాన్‌భవ! ప్రహ్లాదకుమారా రా నాయనా! కుశలమేకదా!

ప్రహ్లాదుడు : కుశలమే తండ్రీ! గురువుల నన్ను తమ పుత్రునిలా భావించి ఆదరించారు.

హిరణ్యకశిపుడు : ఆయుష్మాన్‌భవ కుమారా! ఎంత కాలమైనది నిన్ను చూసి, విద్యాభ్యాసం చక్కగా చేసావా! శాస్త్రాలన్నీ చదివావా? గురువులు నీకు ఏమి బోధించారు. నీవేమి తెలుసుకున్నావు?

ప్రభూ : తండ్రీ! గురువులు నాకు సమస్త శస్త్రాస్త్ర విద్యలూ బోధించారు. చదువులలో సారాన్ని తెలుసుకున్నాను తండ్రీ!

పద్యం : చదివించిరి నను గురువులు, చదివితి దర్మార్థ ముఖ్య శాస్త్రంబులు
నే జదివినవి గలవు పెక్కులు, చదువులలో మర్మ మెల్ల చదివితి తండ్రీ!

హిరణ్య : శభాష్ కుమారా! లెస్స! మాకు చాలా ఆనందంగా ఉంది. తులసి వనంలో కలుపు మొక్క మొలుస్తుందా? నా కడుపున జడుడు జన్మిస్తాడా! దైత్య వంశ వర్ధనునిలా నీవు కనిపిస్తున్నావు. భళి భళీ! నిన్ను ఈ స్థాయికి తెచ్చిన గురువులు ప్రశంశనీయులు. వత్సా! ఏదీ నీవు నేర్చుకొన్న విద్యలో నీకు నచ్చిన పద్యాన్ని చదివి తాత్పర్యం వివరించు నాయనా!

పద్యం : ఎల్ల శరీర ధారులకున్ ఇల్లను చీకటి నూతి లోపలం
ద్రెళ్ళక వీరు నేమను మతిభ్రమణంబున భిన్నులై ప్రవ
ర్తిల్లక సర్వమున్నతని దివ్యకళా మయ మంచు విష్ణునం
దుల్లము జేర్చి తారడవి నుండట మేలు నిశాచ రాగ్రణీ!

తండ్రీ : సర్వజీవులు ఇల్లు అనే నూతిలో కూరుకుపోకుండా సర్వము శ్రీ మహా విష్ణువు యొక్క వైభవంగా భావించి ఆ పరమ పురుషుని స్మరిస్తూ అడవులలో జీవించడం ఉత్తమమని నా అభిప్రాయం.

హిరణ్య : ప్రహ్లాదకుమారా ఆపు! ఎవరు చెప్పారు నీకీ పద్యం. విష్ణువు రాక్షస ద్రోహి, దానవ కులాంతకుడు. అతనిని స్మరించడమే మహాపాపం. మనకు దైవారాధనలు ఆచరణీయమే.

నాయనా కాని మన కుల దైవమూ, ఈ సృష్టికి లయకారకుడూ పరమేశ్వరుడు. వారిని స్మరించు. నాకు వర ప్రదాత, సకలచరాచర సృష్టికర్త అయిన బ్రహ్మదేవుడ్ని ఆశ్రయించు. అంతే కాని శ్రీ హరినా నీవు స్మరించేది. శత్రు సంకీర్తన చేసి నా హృదయయాన్ని కలవరపరిచావు నీ పిన తండ్రిని వధించిన ఆ ఘాతకుడా నీకు ఆరాధ్యదైవం.

ప్రహ్లాదుడు : అతడు దుష్ట శిక్షకుడు, శిష్ట రక్షకుడు కదా! తండ్రీ

హిరణ్య : అంటే నీ పిన తండ్రి దుష్టుడనా నీ అభిప్రాయం

ప్రహ్లాదుడు : నా పిన తండ్రి శ్రీ హరి చేతిలో వధింపబడిన అదృష్టవంతుడు తండ్రీ!

లీలా : కుమారా! ప్రహ్లాదా! తండ్రి దైవ సమానులని నీకు తెలుసుకదా! మరి నీ తండ్రికి ఇష్టంలేని విరోధి నామాన్ని ఎందుకు స్మరిస్తావు నాయనా! నీ కెందు కింత పంతం. హరి భక్తి మాన రాదా నాయనా!

ప్రహ్లాదుడు : మాతా! అన్నీ తెలిసిన నీవే ఈ మాటలు అనవచ్చా. హరి భక్తి లేని జీవితం వ్యర్థం కాదా!

హిరణ్య : ఆచార్య వర్యులారా! బాలునికి విద్యలు బోధిస్తామని విరోధి శాస్త్రాలు నేర్పిస్తారా?

చండా : దాన వేంద్రామేము మీకు హితులము, పురోహితులము, మీ పాదాలపై ప్రమాణం చేసి చుబుతున్నాం. విరోధి శాస్త్రాలు మేఉ బోధించినవి కావు.

హిరణ్య : ఓ ప్రహ్లాదా! గురువులు చెప్పని ఈ బుద్ధి దానవ చక్రవర్తికి వారసుడవు నీకిలా పుట్టింది.

ప్రహ్లాద : తండ్రీ! హరిభక్తి ఒకరు చెబితే అంకురిస్తుందా కర్మవలయాలలో చిక్కుకొన్న వారికి ప్రశాంతి నిలయుబైన పుణ్య పురుషుడు కనిపిస్తాడా!

హిరణ్య : ఓరీ వైరి విభూషణా! విష్ణువుకి బంటులా మాట్లాడుతున్నావు అతడిని సంహరించాలే కాని భజింపరాదు. నీవురాక్షస వీరుడనే సంగతి మరిచిపోకు.
"సురలం తోలు టయో, సురాధిపతులన్ స్రుక్కించుటో, సిద్ధులం పరి వేధించుటయో, ముని ప్రవరులన్ బాధించుటో" యక్ష కిన్నెనర, గంధర్వ విహంగనాగ పతులన్ నాశంబు నొందించుటో కాని హరియంచున్ గిరియందు ఏల చెడెదవు మోహాంధుడవై పుత్రకా!"

ప్రహ్లాదుడు : తండ్రీ! ఆనుము అయస్కాతం వైపు ఆకర్షింపడినట్లు దైవ యోగం చేత హృషీకేశుని యందు నా చిత్తం లగ్నమైంది.
మందార మకరంద మాధుర్యమున దేలు మధుపంబు వోవునే మదనములకు
నిర్మల మందాకినీ వీచికల దూగురాయంగ సనునె తరంగిణులకు
లలిత రసాల పల్లన ఖాదియై చొక్కు కోయిల సేరునే కుటజములకు
నంబు జోదర దివ్య పాదార విందం, చింత నామృత పాన విశేష మత్త
చిత్తమేరీతి నితరంబు జేర నేర్చు? వినుత గుణశీల మాటలు వేయునేల?
అంతేకాందు (కమలామనేర్పించు నేరములు పద్యం)

| | | |
|---|---|---|
| హిరణ్య | : | ఓరీ పితృ ద్రోహి: నా వంశమున కుమారుని ఏర పుట్టిన కులాంతకుదవు, నిన్ను వధించడమే తక్షణ కర్తవ్యము. ఎవరక్కడా... |
| భటులు | : | మహా ప్రభూ! |
| హిరణ్య | : | భటులారా! దేహంలో వ్యాధిగ్రస్తమైన అంగాన్ని వైద్యుడు ఖండించినట్లు కుల నాశకుడయిన ఈ దుర్మతిని చిత్రహింసలు పెట్టండి. |
| లీలా | : | స్వామీ! ఇదేమి శిక్ష. బాలుడ్ని కనికరించండి స్వామీ కనికరించండి. |
| హిరణ్య | : | హూ.... తక్షణం శిక్షను అమలు చెయ్యండి. |
| భటులు | : | మహా ప్రభూ! |
| లీలావతి | : | స్వామీ విశాల విశ్వాన్ని ఇంద్రాది దేవతల్ని శాసించగల సమర్థులే, పసిబాలుణ్ణి అందునా మీ కన్న బిడ్డను కనికరించిమనను మార్చకేలాస్వామీ! కరుణించి నాకు పుత్ర భిక్ష పెట్టండి. |
| హిరణ్య | : | పుత్రుడన్న మమకారం నాకుమాత్రం లేదా దేవీ! కాని వాని పలుకులు కర్ణకఠోరంగా ఉన్నాయి. దానవకుల వినాశనాన్ని సూచిస్తున్నాయ్ ఎలా సహించమంటావు. |
| లీలావతి | : | ఈ ఒక్క మారు సహించండి ప్రభూ! మీ శౌర్యపరాక్రమాలు వినిపిస్తే తన తండ్రి ఎంతటి ఉన్నాతుడో వాడు గ్రహిస్తాడు. దయచేసి మన్నించండి ప్రభూ. ప్రహ్లాదుడు తప్పక మారతాడు. |
| హిరణ్య | : | సరే మీ పలుకులు సమయోచితంగా ఉన్నాయి. ప్రయత్నించి చూద్దాం. ఎవరక్కడ ప్రహ్లాదకుమారుడ్ని తక్షణం తీసుకురండి. |
| భటులు | : | ప్రభూ! ఎన్ని విధాలుగా ఈ బాలకుని హింసించినా సంహరించలేకపోయాము. అంతకంతకు తేజోవంతంగా భాసిల్లుతున్నాడు ప్రభూ. |
| హిరణ్య | : | ప్రహ్లాదా! వక్రాలు వచిస్తూ తర్కాలు పలుకుతున్నావు.<br>రాక్షస వంశచందన వనలో కంటక వృక్షంలో జన్మించావు రాక్షస వంశం నాశనం చేసే విష్ణువు అనే గొడ్డలికి కఱ్ఱలా అమరావు. నా ముందు దేవతలందరూ తలవంచవలసిందే. యక్షులైన, యక్షగరుడ గంధర్వ విద్యాధర దిక్పాలకులైనా నా ముందు గడ గడలాడ వలసిందే. నన్ను చూసి సూర్యుడు ప్రకాశించడానికి భయపడతాడు. అగ్ని ప్రతాపహీనుడై ఉంటాడు. నా ముందు వాయువు శీతల పవనాలు వీచవలసిందే. నేను తలెత్తి చూస్తే యముడు ప్రాణాలు హరించడానికి కూడా భయపడతాడు. పసివాడిని అంతంత మాటలా నీకు! ఇక్కడ నీకెవరు దిక్కు. |
| ప్రహ్లాదుడు | : | బలయుతులకు, దుర్బలులకు, బలమెవ్వడు నీకు నాకు బ్రహ్మాదులకున్ బలమెవ్వడు, ప్రాణులకును బలమెవ్వండట్టి విభుడు బలమసురేంద్రా! |
| హిరణ్య | : | దుర్మదాంధుడవై కన్ను మిన్ను గానక అదురు బెదురు లేక వదరుకున్నావు. విష్ణువు గురించి ముల్లోకాలు గాలించాను. ఎక్కడా కనిపించలేదు. ఆ పిరికి పంద పలాయన మయ్యాడు. వాడెక్కడున్నాడో చెప్పు నిన్నూ వాడినీ కలిపి సంహరిస్తాను. |

ప్రహ్లాద : తండ్రీ! విష్ణువు సర్వ వ్యాపకుడు అతడు చోటే లేదు. నీటిలో వుంటాడు. నింగిలో ఉంటాడు. నీలో ఉంటాడు నాలో ఉంటాడు. ఈ నిఖిల జగత్తు అంతటా వ్యాపించి ఉన్నాడు తండ్రీ!

పద్యం : ఇందు గల డందులేడని సందేహము వలదు, చక్రి సర్వోపగతుం
డెందెందు వెదకి చేచిన, నందందే కలడు దాన వాగ్రణి వింటే

హిరణ్య : ఓరి కుంకా! విష్ణువు అంతటా ఉన్నాడని ప్రేలుచున్నావు. నీ చక్రిని ఈ స్తంభంలో చూపగలవా.

ప్రహ్లాదుడు : బ్రహ్మ మొదలు బ్రహ్మాండమంతా వ్యాపించి ఉన్న నారాయణుడు. ఈ స్తంభంలో ఉండడా తండ్రీ!

హిరణ్య : స్తంభాన్ని బ్రద్ధలు కొట్టుట, నృసింహస్వామి ఆ విర్భావం.
భళా కుమారా! భళా! ఇంత కాలానికి నీ చక్రి నా చేతిలో చిక్కాడు. హిరణ్యకశిపుని వధ ప్రహ్లాద స్తుతి – ప్రహ్లాదుని ఈశీర్వదించుట.

శ్లోకము : "శ్రీమానినిని భక్త..... శుభం"